జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, జులై 28, 2026 పేజీలు: 7

ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుకు

# స్థల పరిశీలన

## -తహసీల్దార్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్ కర్నూల్ : 27 జులై (ప్రజా జ్యోతి) వంగూరు మండల ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలను ఒకేచోట అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం వంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న సుమారు ఏడున్నర ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత స్థల విస్తీర్ణం,సరిహద్దులు,ప్రభుత్వ భూమి అందుబాటు,భవిష్యత్ విస్తరణకు ఉన్న అవకాశాలు,రాకపోకలకు అనువైన మార్గాలు, మౌలిక వసతుల కల్పనకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అలాగే

సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను

# వందశాతం పూర్తి చేయాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట ప్రతినిధి జూలై 27 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఓటరు ఎన్యూమరేషన్ పత్రాల సేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటికే దాదాపు 95 శాతం పూర్తయిందని, మిగిలిన 5 శాతాన్ని కూడా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) సమన్వయంతో పూర్తి చేసి వందశాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి

# వైద్యం అందిస్తున్నాం

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- రూ.15 లక్షలతో అధునాతన శస్త్ర చికిత్స పరికరాల అందజేత..
-త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభం



నీటి వనరుల సంరక్షణతో పాటు బాల కార్మిక

# నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

## ి గద్వాల కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల జూలై 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ సమీక్ష సమావేశం, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్

కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనులను గడువు లోగా

# పూర్తి చేయాలి



-ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ
-పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి
-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

### ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుకు

# స్థల పరిశీలన

ప్రతిపాదిత ప్రాంగణంలో రెవెన్యూ,వ్యవసాయం,పంచాయతీరాజ్,విద్యుత్, గ్రామీణాభివృద్ధి,వైద్య ఆరోగ్యం,మహిళా సంక్షేమం తదితర ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఒకే చోట ఏర్పాటుచేసే అవకాశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా,పారదర్శకంగా అందించేందుకు ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తూ ప్రతిపాదిత స్థలానికిసంబంధించిన సర్వే నంబర్లు,విస్తీర్ణం,యాజమాన్య హక్కులు,భౌగోళిక పరిస్థితులు,మౌలిక వతులు, ఇతర సాంకేతిక అంశాలతో కూడిన సమగ్ర నివేదికలను సిద్ధంచేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నివేదికలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని,ఎలాంటి వివాదాలకు తావులేకుండా వివరాలను పొందుపరచాలని సూచించారు.ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలు వివిధ శాఖల కార్యాలయాల కోసం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని,ఒకే ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తే ప్రజల సమయంతోఆదా కావడంతో పాటు పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్.వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా పరిపాలనను గ్రామీణ ప్రాంతాలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని అన్ని శాఖల కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో రావడంవల్ల ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగవంతంగా,సులభంగా అందుతాయని,అందుకు వంగూరు మండలంలో అనువైన ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండటం సంతోషకరమని, అవసరమైన ప్రతిపాదనలను త్వరితగతిన ప్రభుత్వానికి పంపించి నిర్మాణ పనులు ప్రారంభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం పూర్తయితే మండల ప్రజలకు ఆధునిక పరిపాలనా సేవలు ఇంకా చేరువై ప్రభుత్వశాఖల మధ్య సమన్వయం పెరిగి ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశముందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి,అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,తాహసిల్దార్ మోహన్ రెవెన్యూ అధికారులు,మండల అధికారులు,ఇంజినీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నీటి వనరుల సంరక్షణతో పాటు బాల కార్మిక

# నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

పథకంపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని,పోలీసు శాఖ,శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి బాలల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.ఈ నెల 29న ఎంపీడీవోలు అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశాలు నిర్వహించి ఎల్‌నినో ప్రభావం,జలసిరి, విబీజీ రంజీ,విద్య తదితర అంశాలపై సమగ్రంగా చర్చించాలని సూచించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంపై నిరుద్యోగ యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని,శిక్షణ సమయంలో స్టైఫండ్‌తో పాటు ఇతర సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హులైన ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకానికి సంబంధించిన గోడపత్రికలను కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు,అదనపు ఎస్పీ శంకర్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్,జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారి సునంద,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్,మిషన్ భగీరథ ఈఈ పరమేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలి

సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్.ఐ.ఆర్. పురోగతిపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ పత్రాల సేకరణ అనంతరం రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఇంకా మిగిలిన 5 శాతం ఓటర్లలో కొందరి పేర్లు రెండు ప్రాంతాల్లో ఉండే అవకాశం ఉందని, తమ ఓటు ఎక్కడ కొనసాగించాలనే సందిగ్ధంలో వారు ఉండవచ్చని పేర్కొన్నారు.ఒక ఓటరుకు ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలని, రెండు చోట్ల ఓటరు పేర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటర్లు తమ ఓటు ఎక్కడ కొనసాగించాలనుకుంటున్నారో నిర్ణయించుకుని, మరో ప్రాంతంలోని ఓటును రద్దు చేయించుకునేందుకు సంబంధిత బీఎల్‌వోకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ప్రస్తుతం ఓటు కొనసాగించదలిచిన పోలింగ్ కేంద్రానికి చెందిన బీఎల్‌వోకు ఎన్యూమరేషన్ పత్రాలు పూర్తి చేసి అందజేయాలని తెలిపారు.రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలు తమ పరిధిలో ఇంకా ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించని ఓటర్లకు అవగాహన కల్పించి, వారు త్వరితగతిన పత్రాలు పూర్తి చేసి అందజేసేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, సీ-సెక్షన్ అధికారి జయసుధ, రాజకీయ పార్టీల ప్రతినిధులు అబ్దుల్ సలీమ్, కెంచి శ్రీను, మహమ్మద్ సలీమ్, వెంకట్రాం రెడ్డి, రాఘవ చౌదరి, కెంచి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనులను గడువు లోగా

# పూర్తి చేయాలి

నాగర్ కర్నూల్ : జులై 27 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ముఖ్యమంత్రి స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం గ్రామంలో సందర్శించి,వివిధ శాఖలకు చెందిన నిర్మాణాల్లో ఉన్న పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి గ్రామంలో చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల పురోగతిని,నిర్మాణ నాణ్యతను,ప్రజలకు అందుతున్న సౌకర్యాలను నేరుగా పరిశీలిస్తూ సంబంధిత శాఖ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ముందుగా గ్రామంలో నిర్మించనున్న ఏటీసీ (ఊజు) భవనానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ పరిశీలించి భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని పరిపాలనా, సాంకేతిక ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మరింత బలోపేతం కావాలంటే నిర్మాణ పనుల్లో జాప్యం చోటు చేసుకోకుండా చూడాలని సూచించారు.అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.తరగతి గదుల నిర్మాణం,భవనం నాణ్యత,మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించి విద్యార్థులకు సురక్షితమైన,ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యా వాతావరణాన్ని అందించేందుకు నాణ్యతా ప్రమాణాలను రాజీపడకుండా పాటించాలని స్పష్టం చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఉండాలని అభివృద్ధి పనుల్లో నాణ్యత,పారదర్శకత,వేగం ఈ మూడు అంశాలను అధికారులు తప్పక పాటించాలని,ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనిని అత్యంత బాధ్యతతో పూర్తి చేయాలన్నారు.గ్రామ ప్రవేశ ద్వారం వద్ద నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం కారణంగా రోడ్డుపైకి వచ్చిన మిషన్ భగీరథ గేట్‌వాల్వు కలెక్టర్ పరిశీలించి రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా,ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రస్తుతం ఉన్న నిర్మాణాన్ని తొలగించి వెనుక భాగంలో నిర్మించాలని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్ సింగ్కు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా,వంగూరు మండలంలోని గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ మెయిన్ వాల్వ్ మార్పు పనులు చేపట్టే సమయంలో నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు కార్యాచరణ రూపొం దించాలని,అవసరమైతే ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేసి గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మిషన్ భగీరథ,పంచాయతీరాజ్,ఆర్ & బి,విద్యాశాఖ,ఇతర శాఖలకు చెందిన అధికారులు,ఇంజినీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి

# వైద్యం అందిస్తున్నాం

మహబూబ్‌నగర్, జులై 27 (ప్రజా జ్యోతి బ్యూరో ):

మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ముడా నిధుల ద్వారా రూ.15 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన అధునాతన శస్త్ర చికిత్స పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, త్వరలోనే మహబూబ్‌నగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. మదర్ అండ్ చైల్డ్ కేర్ యూనిట్ సేవలను మరింత మెరుగుపరుస్తూ, గర్భిణీలు, తల్లులు, శిశువులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డెలివరీ కోసం వచ్చే మహిళలకు అవసరమైన వైద్య పరికరాలు, మందులు, చికిత్స సేవలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. డాక్టర్లు, నర్సులు, ఆశా వర్కర్లకు విశ్రాంతి సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు కూడా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, రోగులతో పాటు వారి అటెండెంట్లు కూడా పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం, పాన్ వినియోగం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. డెలివరీ వార్డులో అనవసర రద్దీని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వారం శుభ్రత, మరమ్మత్తు పనులు నిర్వహిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అంతకుముందు ఎమ్మెల్యే గర్భిణీల ఓపీ విభాగాన్ని సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మల మమత , డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, కార్పొరేటర్లు సల్మాన్, షబ్బీర్ అహ్మద్, రమేష్ రెడ్డి, ఫక్రు, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల రక్షణకు డిజిటల్ రికార్డులను రూపొందించాలి

నాగర్ కర్నూల్ : జులై 27(ప్రజా జ్యోతి)

భూదాన భూములు అన్యాక్రాంతం అక్రమాలకు గురి అవుతున్నవి వాటి పరిరక్షణ కోసం ప్రత్యేక డిజిటల్ రికార్డులను రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ అధ్యక్షులు శంకర్ నాయక్ అన్నారు.సోమవారం జిల్లా సర్వోదయ మండల్ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో భూదాన్ భూములు 1.79 వేల ఎకరాల భూములలో కొన్ని అన్యాక్రాంతం,అక్రమాలకు, కబ్జాలకు గురి అవుతున్నవి వాటి విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయని పేదవారికి చెందవలసిన భూములను పట్టించుకోకపోవడం విచారకరం మని,రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని భూదాన్ భూములను రక్షించుటకు జిల్లా కలెక్టర్లు,ఆర్డీవోలు,తహసిల్దార్లు కఠిన చర్యలు తీసుకొని అట్టి భూములను గుర్తించి ఆక్రమణకు గురైతే అందుకు కారకులైన వారిపైకి చర్యలు తీసుకొని అట్టి భూముల్లో భూదాన్ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.సర్వోదయ మండల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారి భూములు దానం ఇచ్చిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని ఆ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి భూదాన్ బోర్డు ఏర్పాటుకు అనుకూలం గా స్పందించాలని,రక్తపు బొట్టు చిందకుండా 14 సంవత్సరాలు పాదయాత్రతో దాదాపు 47 లక్షల ఎకరాల భూములను దానంగా సేకరించిన చరిత్ర వినోబాబావే కే దక్కిందని అందుకే దీనిని రక్తరహి త విప్లవమని అన్నారని,గాంధీజీ ఏర్పాటు చేసిన సర్వోదయ మండల్ ద్వారా భూధాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆమోదంతో ముందుకు వెళ్లాలని,ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అందువల్ల భూములు పేదలకు చెందకుండా అక్రమణకు గురి అవుతున్నాయని జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు భూదాన్ భూముల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,జిల్లా ప్రతినిధి జూపల్లి రాములు,మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రవీణ,రాము యాదవ్,ఎం.వెంకట్ స్వామి,కిషోర్,రాఘవ,బాదం పరమేష్ లు పాల్గొన్నారు.



# ఆర్భాటాల కొరకే... శిలాఫలకలా.?

**- సంవత్సరం గడిచిన నేటికి ప్రారంభం కానీ పనుల జాడలు**
**- తక్షణమే పనులు ప్రారంభించాలి**
**-మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్**

నాగర్ కర్నూల్ జులై 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
మున్సిపల్ లోని వివిధ వార్డులో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందస్తంగా ఉంది అన్నట్లు అధికార కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే తీరు ఉందని అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని ఐదవ వార్డులో మాజీ కౌన్సిలర్లు మన్ను పటేల్, రమేష్ రావు లతో కలిసి కాలనీలో కలియ తిరుగుతూ.....కాలనీవాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ గత సంవత్సరం 03-06-2025 న డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 3 లక్షలతో స్థానిక ఎమ్మెల్యే, శంకుస్థాపన చేసిన నేటికీ సంవత్సరం గడిచినా కూడా పనులు చేయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే శిలాఫలకాల ఆర్భాటాలు తప్ప... పనుల పురోగతిలో శూన్యమని ఆయన ఆరోపించారు. అదేవిధంగా డ్రైనేజీలు నిర్మించక రోడ్లపై మురుగునీరు పారి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, మున్సిపల్ అధికారులు స్పందించి




డ్రైనేజీలను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కాగా మున్సిపల్ కౌన్సిల్ మే 7 తో ముగియడం ద్వారా మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. పట్టణ కేంద్రంలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలపై ప్రత్యక్ష పోరాటాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో వర్షాలు కురిసే నేపథ్యంలో పట్టణంలో ప్రజలు రోగాల బారిన పడకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మన్ను పటేల్, రమేష్ రావు , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న క్లైమ్స్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలి

**నారాయణపేట ప్రతినిధి జూలై 27 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ప్రగతి శీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘశీ( టి యు సి ఐ) ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు డబ్బులు మంజూరై సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ అకౌంట్లో డబ్బులు జమ చేయలేదు. అదేవిధంగా లేబర్ గుర్తింపు కార్డుల కోసం మీ సేవలో ఆన్లైన్ చేసుకొని మూడు నెలలు గడుస్తున్నా గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు లేబర్ కార్డులు వెంబడి అప్రూవల్ చేసి కార్మికులకు ఇవ్వాలని ఈరోజు తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏ ఎల్ వో బాసిద్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దేశంలో భవన నిర్మాణ రంగం వ్యవసాయ రంగం తర్వాత రెండవది మన రాష్ట్రంలో సుమారుగా 30 లక్షల మందికి పైగా జీవిస్తున్నారు వీరి కోసం 1996లో చట్టం వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో 2009 నుండి అమలు లోకి వచ్చింది. నిర్మాణ రంగా కార్మికుల యొక్క తెలివి చాలా అమూల్యమైనది దేశంలో తాజ్ మహల్, బాక్రానంగల్ కూతుబ్మినార్ నుండి రాష్ట్రంలో ఉన్న జూరాల ప్రాజెక్ట్, నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యామ్ పెద్ద నగరాలైన ముంబై, సూరత్, నగరాల్లో నిర్మాణ కార్మికులుగా శ్రమ చేసిన వారు భవన నిర్మాణ కార్మికులు కానీ అలాంటి భవన నిర్మాణ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పధకాలు కొనింటిని సహజ మరణం, ప్రమాద మరణం కు ఇస్తున్న సంక్షేమ పధకాలు ప్రవేట్ ఇన్సూరెన్సు కంపెనీలకు ఇవ్వడానికి పునుకున్నారు వాటిని విరామించుకోవాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూనమని



అన్నారు. సంక్షేమ బోర్డులో జమ అయిన నిర్మాణ కార్మికుల యొక్క డబ్బులను నిర్మాణ కార్మికుల కోసం మాత్రమే ఖర్చు చేయాలనీ సూచించారు. అదే విదంగా 2009 నుండి ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా లో గుర్తింపు కార్డు తీసుకొని ఉన్నారు. సంక్షేమ పథకాలు కార్మికులకు అందడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికుల కు నిరాశకు గురవుతున్నారు. ఒకపక్క సంక్షేమ బోర్డులో కోట్లాది రూపాయలు ఉన్న డెత్, డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్, కోసం అప్లై చేసుకున్న సంవత్సరాలు గడిచిన డబ్బులు అకౌంట్ లో జమ కావడం లేదు. ఈ సమస్యల వెంటనే పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని, కోరుతున్నాం సమస్యలు పరిష్కారం గానిచో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలియ చేస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమం లో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజి భుట్టో బి ఓ సి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప, జిల్లా నాయకులు హనుమంతు కార్మికులు మొగులప్ప బాలప్ప, రాములు, రఫియ బేగం, శివ, సలీం, , హనుమంతు, రాజు దేవప్ప, అశోక్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లో వనజీవ విద్య ప్రారంభం

**-ప్రపంచ పులుల దినోత్సవం, వనజీవ విద్య కార్యక్రమానికి శ్రీకారం**
**- ఘనంగా పులుల దినోత్సవ వేడుకలు**

నాగర్ కర్నూల్ జులై 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా... హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో “వనజీవ విద్య” పేరుతో ఏడాది పొడవునా నిర్వహించనున్న పర్యావరణ, వన్యప్రాణి అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని అచ్చంపేట డివిజన్‌లోని లింగాల రేంజ్ గిరిజన సంక్షేమ పాఠశాలలో ప్రారంభించారు.
ఈ సందర్భంగా హైటికోస్ నల్లమల ల్యాండ్‌స్కేప్ కోఆర్డినేటర్ బాపురెడ్డి మాట్లాడుతూ, వన్యప్రాణులు, అడవుల పరిరక్షణపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే అవగాహన...పెంపొందించడం “వనజీవ విద్య” కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రపంచ పులుల దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ, పులులను సంరక్షించడం ద్వారా మొత్తం అటవీ పర్యావరణ వ్యవస్థను కాపాడగలమని పేర్కొన్నారు. అదేవిధంగాహైటికోస్ రీసెర్చ్ అసోసియేట్ అఖిల్ ఆహార గొలుసు, జీవవైవిధ్యం మరియు సుస్థిర అభివృద్ధిలో వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. బయాలజిస్ట్ రవికాంత్ మాట్లాడుతూ, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 2016లో కెమెరా ట్రాప్‌ల ద్వారా గుర్తించిన పులుల సంఖ్య 10 ఉండగా, నిరంతర సంరక్షణ చర్యలు, శాస్త్రీయ పర్యవేక్షణ, నివాస ప్రాంతాల పరిరక్షణ ఫలితంగా 2026 నాటికి 44 పులులకు పెరిగిందని తెలిపారు.అటవీ శాఖ బీట్ అధికారి మురళి ప్రపంచ పులుల దినోత్సవం ఆవిర్భావం, పులుల సంరక్షణ అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు స్టీల్ వాటర్ బాటిళ్లను బహుమతులుగా అందజేశారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా స్టీల్ బాటిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 215 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అటవీ శాఖ బీట్ అధికారులు ఖాదర్ పాషా, ప్రవీణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హైటికోస్ సిబ్బంది ఇమ్మాన్యుయేల్, ప్రేమ్ కుమార్, ఆంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతం చేశారు. కాగా..హైటికోస్ మరియు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న “వనజీవ విద్య” కార్యక్రమం ద్వారా రానున్న ఏడాది కాలంలో పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, జీవవైవిధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.. ప్రపంచ పులుల దినోత్సవ కార్యక్రమాలు ఫారెస్ట్ సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు




## శ్యామ్ సాగర్ కుటుంబానికి శ్రీకర్ గౌడ్ అండ

**- రూ.30 వేల ఆర్థిక సాయం.. ముగ్గురు పిల్లలకు ఉచిత విద్య ఏర్పాటు**



**వనపర్తి, జూలై 27 (ప్రజాజ్యోతి):**
వనపర్తి పట్టణలోని 23వ వార్డు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ మానవత్వాన్ని చాటుతూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చీర్ల శ్యామ్ సాగర్ (స్వామి) కుటుంబానికి రూ.30,000 ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, శ్యామ్ సాగర్ ముగ్గురు పిల్లలకు ప్రైవేట్ స్కూల్‌లో ఉచితంగా విద్య అందేలా పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి ఫీజు పూర్తిగా మాఫీ చేయించారు. కుటుంబానికి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహకారం కొనసాగిస్తామని శ్రీకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మణి కలెక్షన్ శశి, రాము తదితరులు పాల్గొని శ్యామ్ సాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**- నంచర్ల గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ**



**మహమ్మదాబాద్, జూలై 27 (ప్రజా జ్యోతి):**
ప్రతి వ్యక్తి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని నంచర్ల గ్రామ సర్పంచ్ గాయత్రీ దేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. సోమవారం నంచర్ల గ్రామంలో ఇంటింటికి నాటుకునే మొక్కలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెట్లు పెంచడం ద్వారా సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పచ్చని తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్కిచేరుకు తండా సర్పంచ్ సోమ్లా నాయక్, నంచర్ల ఉపసర్పంచ్ చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి..

వనపర్తి, జూలై 27 (ప్రజాజ్యోతి): రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి అర్హుడూ వినియోగించుకునేలా ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని వనపర్తి అసెంబ్లీ ఇన్‌చార్జ్ శత్రు బుజ్జి రావు పిలుపునిచ్చారు. ఓటు ఉన్నప్పుడే ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రాధాన్యం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలు, మండలాల్లో పర్యటించిన ఆయన, ప్రత్యేకంగా వనపర్తి మండలం నాచహళ్లి గ్రామంలో కొనసాగుతున్న సర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, బి. కృష్ణ, వనపర్తి మండల అధ్యక్షుడు రవికిరణ్, నాచహళ్లి సర్పంచ్ అబ్దుల్లా, చంద్రమౌళి, మోహన్ నాయక్, బీఎల్ఏ-2 ఇన్‌చార్జ్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలి

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**గద్వాల జూలై 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం ధరూరు రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం విత్తన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి రైతులకు మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా జిల్లాలోని 13 మండలాల రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాలతో లాభదాయక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడం,ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో సాగునీటి లభ్యత పరిమితంగా ఉండే అవకాశం ఉందన్నారు.ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరమున్న వరి సాగును వీలైనంత వరకు తగ్గించి,కంది,పెసర,మినుము,శనగ,జొన్న,సజ్జ,మొక్కజొన్న, వేరుశెనగ,నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.తక్కువ నీటితో సాగయ్యే ఈ పంటల ద్వారా తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు,గిట్టుబాటు ధరలు లభించి రైతులు అధిక ఆదాయం పొందే అవకాశముందని తెలిపారు.అలాగే పండ్ల తోటలు,కూరగాయలు,ఇతర ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు,ప్రోత్సాహక పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించాలని,ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలు,సాంకేతిక సేవలు,సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని,పశువులకు తాగునీరు,మేత కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ చెరువులు,కుంటలు,కాలువలను సంరక్షించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని,గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప మాట్లాడుతూ,వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు దీర్ఘకాలిక పంటలకు బదులుగా స్వల్పకాలిక,ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ శాఖ సాంకేతిక సూచనలను పాటించాలని సూచించారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ,పండ్ల తోటలు,కూరగాయలు,ఇతర ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని,ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు,ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతు,ధరూరు సర్పంచ డి.ఆర్.విజయ్,ఏడీఏ,ఎంఏఓలు,ఏఈఓలు,ప్రజా ప్రతినిధులు,వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తలు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నంచెర్ల రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా

### – ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి –వ్యవసాయ అధికారి జె. నరేందర్



**మహమ్మదాబాద్, జూలై 27 (ప్రజా జ్యోతి):**
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండలం నంచెర్ల రైతు వేదికలో రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు సోమవారం ఘనంగా విత్తన మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జె. నరేందర్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పెసర, మినుములు, నువ్వులు, పొద్దుతిరుగుడు, కూరగాయల పంటలు సాగు చేయడం అనుకూలమని సూచించారు. తక్కువ వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.రైతులు ధృవీకరించిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విత్తే ముందు విత్తన శుద్ధి చేయడం వల్ల మంచి మొలక శాతం లభించడంతో పాటు విత్తనాల ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని వివరించారు.సర్పంచ్ ఎస్. గాయత్రి దేవి మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ నాణ్యమైన విత్తనాలతో శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.
వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) దీపిక, నిఖిత, రక్షిత రైతులకు వివిధ పంటలకు అనువైన విత్తన రకాలు, విత్తన శుద్ధి, విత్తన మోతాదు, విత్తే సమయం, పంట యాజమాన్య పద్ధతులు, అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. విత్తన మేళాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను వ్యవసాయ అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విత్తన డీలర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణ, డిప్యూటీ సర్పంచ్ లక్ష్మయ్య, రైతులు చెన్నారెడ్డి, తిరుమల్ రెడ్డి, అంజిలయ్య, పాండు పాల్గొన్నారు.

# వ్యాస పూర్ణిమ విశిష్టతపై విశ్వహిందూ పరిషత్ అవగాహన సమావేశం

అడ్డాకుల, జూలై 27 (ప్రజా జ్యోతి): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం అడ్డాకుల మండల కేంద్రంలో వ్యాస పూర్ణిమ (గురుపూర్ణిమ) విశిష్టతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాచాల జనార్దన్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాస పూర్ణిమ హిందూ సంప్రదాయంలోని అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో ఒకటని తెలిపారు. వేదాలను విభజించి, మహాభారతం, బ్రహ్మసూత్రాలు, 18 పురాణాలు రచించిన మహర్షి వేదవ్యాసుడు జయంతిని ఈ రోజున స్మరించుకుంటారని, అందుకే దీనిని వ్యాస పూర్ణిమ అని పిలుస్తారని చెప్పారు. గురువులను ఆరాధించే రోజు కావడంతో దీనికి గురుపూర్ణిమ అనే పేరూ వచ్చిందన్నారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున వేదవ్యాస మహర్షి అవతరించినట్లు పురాణాలు పేర్కొంటున్నాయని, నాలుగు వేదాలను విభజించి మానవాళికి అందించిన మహనీయుడు వేదవ్యాసుడేనని వివరించారు. “గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్దేవో మహేశ్వరః” అనే భావంతో గురువులను పూజిస్తారని, జ్ఞానాన్ని ప్రసాదించిన గురువుకు కృతజ్ఞతలు తెలిపే రోజుగా గురుపూర్ణిమను భావిస్తారని అన్నారు. ఈ సందర్భంగా వేదవ్యాస మహర్షి చిత్రపటానికి పూజలు నిర్వహించి, భగవద్గీత, మహాభారతం, శ్రీమద్భాగవతం, విష్ణు సహస్రనామం, గురు స్తోత్రం వంటి పవిత్ర గ్రంథాల పారాయణం చేయాలని సూచించారు. గురుపూర్ణిమ రోజున గురువుల ఆశీర్వాదం పొందడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, ధ్యానం, జపం, సత్సంగాల్లో పాల్గొనడం ఆధ్యాత్మిక పురోగతికి దోహదపడుతుందని తెలిపారు. త్వరలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అడ్డాకుల శివాంజనేయ స్వామి దేవస్థానంలో వ్యాస పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే మహిళల కోసం గోరింటాకు కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాంజనేయ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు రాజేశ్వర్ స్వామి, రఘునాథరెడ్డి, విజయమోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఘన స్వాగతం

### – కొండారెడ్డిపల్లి గేటు వద్ద కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆత్మీయ ఆహ్వానం



**నాగర్ కర్నూల్ జులై 27 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొనడంతో పాటు శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకునేందుకు పర్యటిస్తున్న రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్కు సోమవారం సాయంత్రం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గేటు వద్ద ఘన స్వాగతం ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి జిల్లాలోకి చేరుకున్న సందర్భంగా నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్రమంత్రికి స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పుష్పగుచ్ఛం అందజేసి మంత్రిని సాదరంగా ఆహ్వానించగా, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూల బొకేను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, అచ్చంపేట నియోజకవర్గంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సంక్షిప్తంగా చర్చించారు. అనంతరం మంత్రి తన అధికారిక పర్యటనను కొనసాగిస్తూ...అచ్చంపేట నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూరాల నీటిని ఎత్తిపోతల పథకాల ద్వారా రిజర్వాయర్లకు తరలించాలి

### –మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్
### – నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ లిఫ్ట్‌లను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి డిమాండ్



**మహబూబ్‌నగర్, జూలై 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
జూరాల ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వస్తున్న నేపథ్యంలో నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల మోటార్లను వెంటనే ప్రారంభించి రిజర్వాయర్లను నింపాలని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు 27,200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోందని, ప్రాజెక్టు ఇప్పటికే 7.1 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి చేరుకుందని తెలిపారు. ఈరోజు సాయంత్రం లేదా రేపు గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నప్పటికీ, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల మోటార్లను ప్రభుత్వం ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు.పాలమూరు రైతులకు నీటిని అందించకుండా, జూరాల నీటిని శ్రీశైలం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని పోతిరెడ్డిపాడు వైపు వెళ్లే పరిస్థితి కల్పించడం సరికాదని విమర్శించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కంటే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందా అని ప్రశ్నించారు.తక్షణమే భీమా-1లోని భూత్‌పూర్ (1.3 టీఎంసీ), సంగంబండ (3.3 టీఎంసీ), భీమా-2లోని శంకర సముద్రం (1.8 టీఎంసీ), రంగసముద్రం (1.9 టీఎంసీ), నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గూడెందొడ్డి (1.2 టీఎంసీ), ర్యాలంపాడు (4 టీఎంసీ), అలాగే కోయిల్‌సాగర్ (1.5 టీఎంసీ) రిజర్వాయర్లను నింపేందుకు మోటార్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జూరాల ఎడమ, కుడి కాలువలకు పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేసి పాలమూరు రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# యాగాలు హోమాలు వేద వైభవానికి పునాదిరాళ్లు

## స్థానికఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





కల్వకుర్తి, జులై 27( ప్రజా జ్యోతి):
ప్రపంచమంతా సుఖశాంతులతో జీవించాలని సర్వేజన సుఖినోభవంతు అంటూ మాట్లాడడం వేదాలను అందరికీ మంచి చేయాలని రుత్వికులు వేదాలు పటిస్తూ యాగాలు చేయడం యాగాలు యజ్ఞాలు వేద వైభవానికి పునాదిరాల్లాంటివని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణములోని బిఎస్ఎన్ఎల్ మైదానంలో 91వ విశ్వశాంతి మహాయాగం ప్రపంచ మానవాళిసుఖసంతులతో జీవించాలనినిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులుగా వివిధ యాగాలు హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. విష్ణు పంచాయతనం ఆయుత చండీ పతి రుద్రం శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేక కార్యక్రమాలతో పాటు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను అంగరంగ వైభవోపేతంగా జరుగుతున్నాయి. చతుర్విధ పూర్వక మహాగణపతి, మహాసౌర సుదర్శన లక్ష్మీనారాయణ సహిత శ్రీమద్ భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు, భక్తి గీతాలను పాడడంతో పాటు స్వామీజీల ప్రవచనాలు భక్తులను విశేషంగా అలరిస్తున్నాయి. సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు రుద్ర సహిత మృత్యుంజయ పాశుపతాస్త్ర చంద్రహోమాలను నిర్వహించారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు తీసుకొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వేదాలు యజ్ఞాలు ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటుంది అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు దైవభక్తిని కలిగి ఉండాలన్నారు. శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ప్రపంచ మానవాళి సుఖ సంతోషాలతో జీవించడానికి దైవం సహకరించాలని సంకల్పంతో పెద్ద ఎత్తున హోమాలు యాగాలు కల్వకుర్తి ప్రాంతంలో నిర్వహించడం ప్రజలందరికీ మేలు చేస్తుందన్నారు. తోటి వారికి సహాయం చేయాలని ఆకాంక్ష అందరికీ కలగాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ యాగశాల చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామీజీ ఆశీస్సులు అందుకున్న అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ దైవచింతన, భక్తి భావం మనసుకు ప్రశాంతతను అందిస్తుందన్నారు. మానవాళి సుఖశాంతులతో జీవించాలని వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. యాగ ఫలితం అందరికీ అందాలని గువ్వల బాలరాజ్ చెప్పారు. స్వామీజీ మాట్లాడుతూ సర్వ జనావళి సంతోషంగా ఉండాలని సంకల్పంతో యాగాలు హోమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, సురేందర్ రెడ్డి,జూలూరు రమేష్ బాబు, కాయతి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, పసులరమాకాంత్ రెడ్డి, రాహుల్, రాజు, బిజెపి నాయకులు దుర్గాప్రసాద్, నరసింహ, రాఘవేందర్ గౌడ్, జూలూరి ప్రకాష్, బాలకృష్ణ, సురేందర్, సురేష్, యాగ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళా

## ఎమ్మెల్యే వంశీకృష్ణ -జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



వంగూర్ జూలై 27 ( ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో సోమవారం రైతు వేదికలో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాను నిర్వహించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మరియు ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లిజిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ హేమంత్ కేశవ్ పాటిల్ లి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టే పరిస్థితుల్లో రైతులు అధిక నీటి అవసరమున్న వరి సాగుకు బదులుగా లిపప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల పంటలు మరియు కూరగాయల సాగులి చేపట్టి నీటిని ఆదా చేసుకుంటూ అధిక ఆదాయం పొందేలా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.
అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ రైతులు ప్రభుత్వం సూచించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను అనుసరించాలని, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా నీటి వినియోగాన్ని తగ్గించే పంటలను సాగు చేయాలని కోరారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో లిఆయిల్ పామ్ సాగులి, దాని నిర్వహణ, దిగుబడులు, మార్కెట్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు.తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ కె.వి.ఎన్. రెడ్డి లి రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణను అవలంబించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా తక్కువ నీటితో అధిక లాభాలను పొందవచ్చని వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం (ఖ౧ఖ) శాస్త్రవేత్త డా. శైల లి శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన వ్యవసాయ యాజమాన్యంపై రైతులకు సూచనలు అందించారు. లిజిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎం. చంద్రశేఖర్ లి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, విత్తనాల లభ్యత, వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖలు మరియు సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు, ఎరువులు, సూక్ష్మ పోషకాలు, వ్యవసాయ యంత్రాలు, ఆయిల్ పామ్ సాగు మరియు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలకు సంబంధించిన ప్రదర్శనలు ఏర్పాటు చేయగా రైతులు ఆసక్తిగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో లివంగూరు గ్రామ సర్పంచ్ శ్రీ పురుగుల యాదయ్య లి, లిమండల వ్యవసాయ అధికారి (హెూ) ప్రియదర్శిని,వంగూరు, తహశీల్దార్ వంగూరు, మండలంలోని లివ్యవసాయ విస్తరణ అధికారులు (ూజూలు)లి, ఉద్యాన శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత డా. ఏపీజే అబ్దుల్ కలాం

### - మహమ్మదాబాద్ మండలంలో ఘనంగా వర్ధంతి వేడుకలు

మహమ్మదాబాద్, జులై 27 ( ప్రజా జ్యోతి):
భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, "మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను మహమ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు నంచర్ల, గాదిర్యాల్, ముకర్లబాద్, ముందలి తాండా గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. డా. కలాం ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వార్డు సభ్యులు, యువత, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని డా. అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులర్పించారు.



## ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి


- బాధితులకు సత్వర న్యాయం అందించాలి: జిల్లా ఎస్పీ జానకి
- వినతులను స్వయంగా స్వీకరించి అధికారులకు ఆదేశాలు



మహబూబ్‌నగర్, జూలై 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసు శాఖను సంప్రదించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించి ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## కలాం సేవలు దేశానికి స్ఫూర్తి

- యువతకు ఆయన జీవితం మార్గదర్శకం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, జూలై 27 (ప్రజాజ్యోతి):
భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో కలాం విశేష కృషి చేశారని కొనియాడారు. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన డాక్టర్ కలాం జీవితం ప్రతి భారతీయ యువతకు ఆదర్శమని అన్నారు. యువత పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని, కృషి, పట్టుదలతో వాటిని సాధించాలని కలాం ఇచ్చిన సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. దేశ రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధికి కలాం చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ పునరావృతం -ఇద్దరికి జైలు శిక్ష



గద్వాల జూలై 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పదేపదే పట్టుబడుతున్న వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో గద్వాల ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పలుమార్లు పట్టుబడిన ఇద్దరు వాహనదారులకు గౌరవ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (జేఎఫ్‌సీఎం) కోర్టు జైలు శిక్ష విధించింది.ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు వెల్లడించారు.శెట్టి ఆత్మకూరు గ్రామానికి చెందిన నాగరాజు (22) గతంలో రెండుసార్లు మద్యం సేవించి వాహనం నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డాడు.తాజాగా సోమవారం కోర్టు అతనికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది.అదేవిధంగా నది అగ్రహారం గ్రామానికి చెందిన రాముడు (45) వరుసగా మూడుసార్లు మద్యం సేవించి వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడడంతో,కోర్టు అతనికి మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వాహనదారుడితో పాటు ఇతర అమాయకుల ప్రాణాలకు కూడా తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై ఇకపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగుతాయని,మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# నారాయణపేట జిల్లాకు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ బి కే ఎస్ డిమాండ్

**నారాయణపేట ప్రతినిధి జూలై 27 (ప్రజా జ్యోతి)**

ఈరోజు నారాయణపేట విద్యుత్ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్. మరియు విద్యుత్ జేఈఈ రాజు నాయక్ ని కలిసి జిల్లాలో విద్యుత్ పని వేళలు రైతులకు ఇబ్బంది కలుగుతున్న సందర్భంగా చాలా గ్రామాల్లో 10 గంటల నుండి 12 గంటలు మాత్రమే సరఫరా అవుతుంది ప్రస్తుతము ఇప్పుడు వరి పంటలు సాగు చేస్తున్నందున రైతులకు విద్యుత్తు సరఫరా 24 గంటలు ఇవ్వాలని భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర సంఘటన మంత్రి రాజారెడ్డి గారి ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై చర్చించడం జరిగినది విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ లు గాని యంత్ర పరికరాలు లూజ్ లైన్స్ ఏపీ స్విచులు విరిగిపోయిన స్తంభాలు నేలకొరిగిన స్తంభాలు మరమ్మత్తులపై వివిధ రైతాంగ సమస్యలు దృష్టిలో ఉంచుకొని సమస్యను దృష్టికి తీసుకురావడం జరిగింది ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో లేనివో ఉన్నందున రైతులకు వర్షాలు తక్కువ ఉన్నందున బోరు బావిలా పైనే ఆధారపడి వ్యవసాయం ఉన్నందున రైతులకు విద్యుత్తు ద్వారా సాగు చేయడానికి నీరు అవసరం ఉంది నిరంతర విద్యుత్తు కావాలని ప్రభుత్వం దృష్టికి రైతాంగ సమస్యలు తీసుకురావడం జరిగింది ఇట్టి విషయాన్ని వ్రాతపూర్వకంగా వినతి పత్రంలో పొందపరచడం జరిగినది అదేవిధంగా ప్రస్తుతము ప్రభుత్వము ఎన్ని గంటల విద్యుత్తు ఇస్తుంది మాకు సమాచారం కావాలని తెలపడం జరిగింది కానీ కొన్ని విషయాల్లో రైతులకు ధైర్యాన్నిచ్చే సమాచారం ఇవ్వాలని రైతుల ద్వారా డిమాండ్ చేయడం జరుగుతుంది కావున రైతులని ఇబ్బంది పెట్టకుండా సాగు చేసే రైతులకు మనోధైర్యాన్ని ఇచ్చి పంట పండించడానికి విద్యుత్తు నిరంతరంగా ఇవ్వాలని



రైతుల ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము ఇట్టి విషయాన్ని రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. ఉపాధ్యక్షులు శాసముల బాలప్ప. సహకార దర్శులు కాలేశ్వరం మూర్తి మక్తల్ ఆశప్ప విద్యుత్ ప్రముఖ కావలి మైపాల్. మార్కెటింగ్ ప్రముఖ తిరుపతి గౌడ్ కోశాధికారి పటేల్ రంగారెడ్డి. జిల్లా సహకార దర్శి మల్లికార్జున్ మున్కంపల్లి. సహకార దర్శి ప్రభు మిస్కిన్ . ఓబులాపురం మైపాల్ రెడ్డి . దామరగిద్ద మండల అధ్యక్షుడు సుభాష్ మధ్యల బెడ్. నారాయణపేట నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప. ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ. తంగు విశ్వనాథ్ రెడ్డి. మక్తల్ మండల అధ్యక్షుడు కర్ణ శ్రీనివాస్ నారాయణపేట మండల అధ్యక్షుడు శాసన్పల్లి గంప శ్రీనివాస్. తదితరులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది

# అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం

## ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిలో జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవిందరాజ్

**నారాయణపేట ప్రతినిధి జూలై 27 (ప్రజా జ్యోతి)**

సోమవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో సోమవారంభారత మాజీ రాష్ట్రపతి, "మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" డా. ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి డా. గోవింద్ రాజ్ గారు హాజరై కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజ్ గారు మాట్లాడుతూ "కలాం గారు కోట్లాది విద్యార్థులకు స్ఫూర్తి. ఆయన 'కలలు కనండి, వాటిని సాధించండి' అనే సందేశం ప్రతి విద్యార్థి ఆచరించాలి" అని అన్నారు. భారతదేశపు 11వ రాష్ట్రపతి, గొప్ప శాస్త్రవేత్త మరియు పేరొందిన "మిస్సైల్ మ్యాన్". ఆయన పూర్తి పేరు అవల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం. తమిళనాడులోని రామేశ్వరంలో ఒక సాధారణ కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదురించి దేశానికి అత్యున్నత సేవలందించారు. ఆయన శాస్త్రవేత్తగా పలు సేవలు చేయడం జరిగింది డి.ఆర్.డి.ఓ (ణ=ణూ) మరియు ఇస్రో (×ూ=ూ) సంస్థలలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ూూం-×××) రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించారు. అగ్ని, పృథ్వీ వంటి




క్షిపణుల విజయవంతమైన రూపకల్పనతో ఆయనను "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని పిలిచారు. 1998 పోఖ్రాన్-2 అణు పరీక్షలలో ముఖ్యమైన శాస్త్రవేత్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి అకాడమీ మౌంటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ సీఎంఓ రాజేంద్ర కుమార్ జిల్లా సైన్స్ అధికారులకు భాను ప్రకాష్ మండల విద్యాధికారి బాలాజీ మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి నిజాముద్దీన్ రామ్ రెడ్డి సురేష్ గాయత్రి అనురాధ జిల్లాలోని వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందము భాను ప్రకాష్ నరసింహ నర్సింలు మధుసూదన్ పాల్గొన్నారు

# మేయర్ ప్రోటోకాల్‌కు భంగం..

**- బీసీ మహిళా మేయర్‌కు వరుస అవమానాలు.?**

**- 39వ డివిజన్ మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంపై బీసీ సమాజ్ ఆగ్రహం**

**- ప్రోటోకాల్ పాటించకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిక**

**మహబూబ్‌నగర్, జూలై 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో జరిగిన మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో నగర మేయర్‌కు తగిన గౌరవం, ప్రోటోకాల్ కల్పించకపోవడంపై బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మేయర్‌కు కనీస సమాచారం ఇవ్వకుండా కార్పోరేషన్ నిధులతో మినీ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించడం, ప్రారంభోత్సవ శిలాఫలకంపై మేయర్ పేరు లేకుండానే కార్యక్రమం నిర్వహించడం అత్యంత విచారకరమన్నారు. అనంతరం తప్పు గుర్తించి మేయర్ పేరును చేర్చడం జరిగిన లోపాన్ని కప్పిపుచ్చే ప్రయత్నమేనని విమర్శించారు. కార్పొరేషన్‌లో గతంలో నిర్వహించిన పలు సమీక్ష సమావేశాల్లో కూడా మేయర్‌కు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహించడం, డిప్యూటీ మేయర్ ప్రోటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో ఎన్నికైన మేయర్‌కు చట్టబద్ధంగా ఉండాల్సిన గౌరవాన్ని పక్కనపెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మహిళ మేయర్‌కు వరుసగా అవమానాలు జరుగుతున్నాయని పేర్కొంటూ, ఈ విషయంపై మేయర్‌తో పాటు బీసీ సామాజిక వర్గాలన్నీ స్పందించి నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు.

కార్పొరేషన్ పరిధిలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంపై మేయర్‌కు సమాచారం ఇవ్వడం, ప్రోటోకాల్ ప్రకారం తొలి వరుసలో స్థానం కల్పించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అయితే అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ముందుండగా, ఎన్నికైన మేయర్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బీసీ సమాజం మౌనంగా ఉండబోదని, బీసీలను అవమానించే ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించి తగిన గుణపాఠం చెబుతామని మోడల శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు.





# ప్రజావాణి కార్యక్రమంలో మైనారిటీ కాలనీ ప్రజల వినతి



**నారాయణపేట, ప్రతినిధి జూలై 27 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో ఉట్కూర్ మండలం వల్లంపల్లి శివారు (సర్వే నెం. 67) మైనారిటీ కాలనీ నివాసుల వారు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించుకున్నారు. కాలనీ ప్రజలు తెలిపిన విధంగా, 1998లో అప్పటి ప్రభుత్వం 350కి పైగా నిరుపేద కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 100 గజాల స్థలం ఉచితంగా కేటాయించింది. ఆ తర్వాత ప్రభుత్వం గృహ నిర్మాణ పథకాన్ని ప్రారంభించినప్పటికీ, కాంట్రాక్టర్ మధ్యలోనే పనులను నిలిపివేయడంతో అనేక ఇళ్లు అసంపూర్తిగా ఉండిపోవడంతో ప్రజల ఆవేదన ఆధికమైంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఇంద్రమ్మ ఇళ్లు' (ఇండిరమ్మ ఇళ్లు) పథకంలో తమ కాలనీని చేర్చి ఇళ్ల నిర్మాణానికి అనుమతివ్వాలని వారు కోరారు. వారి ఆరోపణ ప్రకారం, ప్రస్తుత పరిస్థితిలో కాలనీ ప్రజలందరినీ ూ3 కేటగిరీలో ఉంచటం వల్ల పథకం లబ్ధి అందుకోలేకపోతున్నారు. అందుకే 350కి పైగా పేద కుటుంబాలకు శాశ్వత గృహాలు నిర్మించే అవకాశం కల్పించే విధంగా మైనారిటీ కాలనీని ఇంద్రమ్మ ఇళ్ల పథకంలో చేర్చి, అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని వారు వినతిపత్రంలో ముఖ్యంగా కోరుకున్నారు. జిల్లా కలెక్టర్ అందరి సమస్యలను గమనించి తగిన చర్యలు తీసుకునేలా కమిటీ లేదా సంబంధ శాఖలను సూచిస్తారని స్థానికులు ఆశ పెంచుకున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి జూలై 27 (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కల్వకుర్తి జులై 27 ( ప్రజా జ్యోతి):**

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మార్చల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి విద్యుత్ కార్యాలయంలో ఏఈ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురవీధుల్లో రోడ్డుకు అడ్డంగా శిథిలావస్థలో ఉన్న స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలి దానితోపాటు కొత్త వైర్ కూడా వెయ్యాలని కోరారు. గ్రామంలోని విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు కిషోర్, యాదయ్య, పర్వత్ రెడ్డి, బాలరాజు, జంగమయ్య, విశ్వేశ్వర్, జంగయ్య గౌడ్, విద్యుత్ అధికారులు ఉన్నారు.



# కనీస సౌకర్యాలకు నోచుకోని ప్రభుత్వ ఆసుపత్రులు.

### ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందని ద్రాక్షనే.

### మెరుగైన వైద్యం కోసం సిపిఎం జిల్లా కలెక్టర్ ధర్నా.



**నారాయణపేట ప్రతినిధి జూలై 27 (ప్రజా జ్యోతి)**

ప్రజలకు మెరుగైన వైద్యం అందుకోవడం అగమ్యగోచరంగా మారిందని నారాయణపేట జిల్లాలో ప్రభుత్వాసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కొరవడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి విమర్శించారు .సోమవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మునిసిపల్ పార్కు దగ్గర ఆ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన ప్రసంగిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రి, జిల్లా మెడికల్ కాలేజీ 97 మంది డాక్టర్లతో నడవాల్సిన ఉండగా కేవలం 30 మంది వైద్యులతో మాత్రమే నడుస్తున్నదని దీనివలన రోజు వారిగా వస్తున్న ఓపి పేషెంట్స్ ఎనిమిది వందల నుండి 1100 మందికి ఓపి పేషెంట్స్ కు మరియు వైద్య విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే వైద్య డాక్టర్లకు ప్రత్యేక ఇన్సెంటివ్ అందించాలని అలా అందిస్తేనే మారుమూల ప్రాంతమైన నారాయణపేటలో డాక్టర్లు పనిచేయడానికి ముందుకు వస్తారని తెలిపారు .జిల్లా మెడికల్ కాలేజీకి సొంత భవనం లేక జిల్లా ఆస్పత్రి భవనాలలోనే నడుస్తున్నదని మెడికల్ కాలేజీకి సొంత భవనాన్ని వెంటనే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రెసిడెంట్ డాక్టర్లు తదితర వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో ప్రభుత్వం కేటాయించి మారుమూల ప్రాంతంలో నారాయణపేట జిల్లా ప్రజలను మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బి .బలరాం పుంజనం ఆంజనేయులు మాట్లాడారు.మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రముకు పెద్ద భవనం ఉన్నప్పటికీ వైద్య సిబ్బంది లేరని రోజుకు 500 మంది హాస్పిటల్ కు రోగులు వస్తున్నారని వారికి సరైన వైద్యం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

కొత్తపల్లి ప్రాథమిక పల్లె దావకానలో డాక్టర్ లేదని ఫార్మాసిస్టు పోస్టు ఖాళీ ఉందని కేవలం ఆశ వర్కర్ తో నడిపిస్తున్న వైనం. ఇది సీఎం నియోజకవర్గంలో ఉండడం శోచనీయమన్నారు. కోటకొండ మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మంచినీటి సౌకర్యం లేదని సరిపడ గదులు లేవని మీటింగ్ హాలు స్టాప్ కు వెయిటింగ్ హాల్ లేవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిధులు మూడు సంవత్సరాలు నుండి రా ఒక రాక కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు .ధన్వాడ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో ఉన్నదని వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. సబ్ సెంటర్ కి 25 లక్షల నూతన భవనాన్ని నిర్మించినప్పటికీ సంవత్సరం నర అయినా ప్రారంభానికి నోచుకోకుండా దిష్టిబొమ్మల ఉంచారన్నారు.కోస్గి మక్తల్ సర్జన్ ఫార్మసిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. మక్తల్ లో ఏరియా హాస్పిటల్ భవనం శిథిలావస్థ ఉన్నదని ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది అన్నారు. నూతన భవనాన్ని వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని డిమాండ్ చేశారు .నారాయణపేట జిల్లా కేంద్రంలో 40 వేల జనాభా ఉన్న ప్రాంతానికి ప్రభుత్వ ఆసుపత్రి లేదని ఆందోళన వ్యక్తం చేశారు వంద పడకలతో నూతన ఏరియా హాస్పిటల్ నిర్మించి వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని కలెక్టర్ ప్రియాంక గారికి అందజేశారు. కలెక్టర్ గారు సిపిఎం బృందంతో మాట్లాడుతూ హాస్పటల్లా సమస్యలపై చర్చిస్తున్నామని పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని సరిపడు డాక్టర్లు కేటాయించుటకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గోవింద్ రాజ్ ,జోషి కే కాశప్ప, నరహరి,అరుణ్,దేవప్ప సిపిఎం సోషల్ మీడియా నారాయణపేట పట్టణ కన్వీనర్ సోఫీ మజార్ హుస్సేన్ తదితరులు ప్రసంగించారు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



### జిల్లాలో కొనసాగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించాలి

**నారాయణపేట ప్రతినిధి జూలై 27 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లాలో వివిధ శాఖలలో కొనసాగుతున్న కార్యక్రమాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ లో భాగంగా పూరించిన ఎన్యూమరేషన్ పత్రాల రేషనైలేజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.రాబోయే రెండు రోజుల పాటు తహసీల్దార్లు ఈ పనిపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలన్నారు.ప్రతి సూపర్‌వైజర్ క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించాలని తెలిపారు.అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. గ్రామాలలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై పంచాయతీ వారీగా సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. రోజూ వారి పురోగతిపై నివేదిక సమర్పించాలని వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీడీవోలకు సూచించారు.ఎల్ నినో ప్రభావం అధికంగా ఉండే ఆస్కారం ఉందని ఆమె తెలిపారు. జిల్లా కు 1,144 ఫామ్ ఫౌండ్ లక్ష్యం విధించారని, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం రెండు ఫామ్ ఫౌండ్ గ్రౌండ్ చేయాలని సూచించారు.అవసరమైతే వెంటనే పరిపాలనా అనుమతులు (ఋఅఔఅశీఅం) మంజూరు చేయాలని ఆదేశించారు.వీ బీ జీ రామ్ జీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రస్తుతం డెంగ్యూ ప్రభావం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా దోమల వ్యాప్తికి ఎక్కువ అవకాశం ఉన్నందున నివారణ చర్యలు చేపట్టాలన్నారు.“మన ఇల్లు -- మన ఆరోగ్యం” కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆ కార్యక్రమ ఫోటోలను జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కి పంపించాలని సూచించారు. దోమల లార్వా నిర్మూలన చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి శుక్రవారం “ఫ్రైడే డ్రైడే” కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఫీవర్ సర్వే పై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నివేదిక ఇవ్వాలన్నారు. ప్రస్తుత సీజన్ అత్యంత కీలకమైనందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సీఎం ప్రజావాణి ద్వారా వచ్చిన అన్ని ఫిర్యాదులను సంబంధిత అధికారులు వచ్చే వారం లోపు పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు.ఈ సమావేశంలో డీ ఆర్ వో రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ/ డీ పీ వో వెంకట్ రాములు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# 40 ఏళ్ల పోరాటం.. ఇంకా దక్కని న్యాయం..!

### 180 మంది చనిపోయినా.. కరగని పాలకుల మనసు! ప్రాజెక్టు కోసం ఊర్లు మునిగాయి.. హామీలు మాత్రం తేలిపోయాయి! ప్రభుత్వాలు మారినా.. నిర్వాసితుల కన్నీళ్లు ఆరలేదు!



**చిన్నంబావి, జూలై 27 (ప్రజా జ్యోతి )**

రాష్ట్ర అభివృద్ధి కోసం తమ పల్లెలను, పంట పొలాలను, జీవనాధారాలను త్యాగం చేసిన వేలాది కుటుంబాల జీవితాల్లో మాత్రం నాలుగు దశాబ్దాలుగా చీకట్లు తొలగలేదని శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో నిర్వహించిన 98, 68 జీవో శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితుల మహాసభ నిర్వాసితుల గుండె చప్పుళ్లకు వేదికగా మారింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 67 ముంపు గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన నిర్వాసితులు ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ న్యాయం కోసం మరోసారి గళమెత్తారు.సభలో మాట్లాడిన నిర్వాసిత సంఘం నాయకులు, న్యాయం కోసం ఎదురు చూస్తూనే ఇప్పటికే 180 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి తర్వాత మరొకరు కన్నుమూస్తున్నా ప్రభుత్వాల స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. తరాలు మారుతున్నా సమస్యలు మాత్రం అలాగే మిగిలిపోయాయని వాపోయారు.శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తమ భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన కుటుంబాలకు 98, 68 జీవోల కింద ఇంటికో ఉద్యోగం, భూమి కోల్పోయిన వారికి పరిహారం, పునరావాసం కల్పిస్తామని అప్పటి ప్రభుత్వాలు హామీ ఇచ్చాయని గుర్తు చేశారు. అయితే నాలుగు దశాబ్దాలు గడిచినా ఆ హామీలు పూర్తి స్థాయిలో అమలు కాలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అయినా న్యాయం జరుగుతుందని ఆశించామని, కానీ ఆ ఆశ ఇప్పటికీ నెరవేరలేదని నిర్వాసితులు తెలిపారు. ఇటీవల జటప్రోలు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 98 జీవో బాధితులకు న్యాయం చేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.”న్యాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే మా యవ్వనం గడిచిపోయింది. ఇప్పుడు వృద్ధాప్యం వచ్చింది. చదువుకున్న మా పిల్లలకు ఉద్యోగాలు లేవు. ప్రాజెక్టు కోసం మేం చేసిన త్యాగానికి ప్రతిఫలం ఎప్పుడు దక్కుతుంది?” అంటూ పలువురు బాధితులు భావోద్వేగానికి గురయ్యారు. కొందరు కన్నీటి పర్యంతమవగా, సభలో ఉన్న మహిళలు కూడా తమ గోడును వ్యక్తం చేశారు.వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన పరిహార గ్రామాల నుంచి మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 98, 68 జీవోల అమలు జరిగే వరకు తమ ఉద్యమం ఆగదని, న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని సభలో ఏకగ్రీవంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితుల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి డాగోజీ రావు, సులగిరి శ్రీనివాసులు, రాఘవేంద్ర శెట్టి, సుగ్రీవుడు, ఎండీ జాంగిర్ పాషా, ఎండి షాలు భాష కుమ్మరి రాజు, సహదేవుడు, ఎండీ షబ్బీర్ అలీ, మంచాలకట్ట బాలయ్య, విష్ణు, దామోదర్ రెడ్డి, శాంతయ్య,రంగస్వామి, వీరశేఖర్, బాలస్వామి, ఉషన్ నాయుడు, బి శ్రీనివాసులు, కొత్తకోట కృష్ణ సుధాకర్, రాజు, శివన్న గౌడు, బాల్ శేషయ్య, రామన్ గౌడు, వెంకటేశ్వర్లు, బాలస్వామి, ఉత్తర గౌడు,తెలుగు కృష్ణయ్య,అనుకులి చంద్రయ్య,తో పాటు వివిధ గ్రామాల నిర్వాసిత మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.’జీవోలు ఉన్నాయి... న్యాయం ఎక్కడ?’సభలో ప్రధానంగా 98, 68 జీవోలను తక్షణమే అమలు చేయాలని, ఇంటికో ఉద్యోగం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని నిర్వాసితులు డిమాండ్ చేశారు. “ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన కుటుంబాలను ఇకనైనా ప్రభుత్వం ఆదుకోవాలి” అని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

